ప్రశాంతంగా కానిస్టేబుల్ రాత పరీక్ష


పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న అదనపు ఎస్పీ శ్రీధర్‌రావు, సిబ్బంది


సాయి బాలాజీ పరీక్ష కేంద్రంలో వద్ద పాప ఊయలలో ఉన్న దృశ్యం


అభ్యర్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు


కేంద్రం వద్ద నంబర్ చూసుకుంటున్న అభ్యర్థులు


కేంద్రం గురించి వివరిస్తున్న యర్రగొండ పాలెం ఎస్సై కోటయ్య

- 175 మంది పోలీసులతో బందోబస్తు
- 7,441 మంది అభ్యర్థులు హాజరు

మార్కాపురం: పట్టణంలో ఆదివారం 21 పరీక్ష కేంద్రాల్లో కానిస్టేబుల్ రాత పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అదనపు ఎస్పీ (క్రైమ్) శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు పోలీస్‌ల ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ ఆర్టీసీ బస్టాండ్‌లలో సీఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. నాలుగు క్లస్టర్‌లుగా విభజించి నలుగురు సీఐలు, 14 మంది ఎస్సైలు, 175 మంది పోలీస్ సిబ్బందితో పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇతర జిల్లాలు ప్రాంతాల నుండి వచ్చిన అభ్యర్థులు కేంద్రాలు తెలియక ఇబ్బందులు పడే వారిని దృష్టిలో పెట్టుకుని పోలీస్‌లు కొన్ని వాహనాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డీఎస్పీ డాక్టర్ ఎం. కిషోర్ కుమార్ విలేకరులకు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తాగు నీటి సౌకర్యం, వైద్య సిబ్బందిని, రెండు అబులెన్స్‌లను కూడా అందుబాటులో ఉంచినట్లు సీఐ భీమా నాయక్ తెలిపారు. పరీక్ష రాసేందుకు చంటి పిల్లలతో వచ్చిన అభ్యర్థినిలకు పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మొత్తం 7841 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 7441 మంది హాజరు కాగా.. 400 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఎటువంటి గందర గోళం లేకుండా అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లను కేంద్రాల ముందు డిస్‌ప్లే చేశారు. డీఎస్పీ డాక్టర్ ఎం. కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో సీఐలు భీమా నాయక్, మారుతి క్రిష్ణ, సుధాకర్ రావు, ఫిరోజ్‌ల సమక్షంలో ఎస్సైలు శశికుమార్, సుమన్, సువర్ణ, ముక్కంటి, రాజేష్, కోటయ్య, సీఐలు మారుతి క్రిష్ణ, సుధాకర్ రావు, ఫిరోజ్‌లు బందోబస్తు పర్యవేక్షించారు.

ఘనంగా గుంటి గంగా భవాని పూజలు


మార్కాపురం:కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి


అలంకరించిన గుంటి గంగా భవాని అమ్మవారు

తాళ్లూరు: గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. విజయలక్ష్మి, ప్రకాశరావు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఆలయానికి రూ. 16,632 ఆదాయం వచ్చినట్లు ఆర్‌ఏ శ్రీనివాసరావు తెలిపారు. సౌకర్యాలను ఆలయ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, ఈఓ భాస్కర్ రెడ్డి, ఆలయ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్లు కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, సహస్రనామ పూజలు, కుంకుమపూజలు, అఖండహారతులు జరిగాయి. బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మార్కాపురం: పట్టణ శివారులోని గుండ్లకమ్మ నది ఒడ్డున ఉన్న లక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రవణ నక్షత్ర సందర్భంగా భక్తి శ్రద్ధలతో స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఉభయ దాతలు పట్టు వస్త్రాలు సమర్పించారు. చక్కా మాలకొండ నరసింహారావు, ఆర్‌కేజీ నరసింహం, రామక్రిష్ణ తదితరులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

రజక విద్యా సేవ సంఘం డైరీ ఆవిష్కరణ


పొదిలిలో డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

పొదిలి రూరల్: ఏపీ రజక విద్యా సేవ సంఘం 2023 సంవత్సరం డైరీని పొదిలిలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రజక విద్యా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి,వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి వెలుగొండయ్య ఆవిష్కరించారు. రాష్ట్రంలో రజక కులంలో 80 శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని, దాని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెయింట్ ఆన్స్ స్కూల్ కరస్పాండెంట్ పి. నారాయణ, ఎస్. వాసు , కె. వెంకటేశ్వర్లు, పి. ఏడుకొండలు, కాశి, రవితేజ, మాలకొండయ్య, రమణయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మద్దిశెట్టిని కలిసిన ఎస్సై


ఎమ్మెల్యేను కలిసిన తాళ్లూరు ఎస్సై ప్రేమ్‌కుమార్

తాళ్లూరు: దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌ను ఆదివారం తాళ్లూరు ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి. ప్రేమ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. దర్శి సీఐ రామ కోటయ్య పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరం విజయవంతం


డాక్టరు దస్తగిరిని సన్మానిస్తున్న పెన్షనర్లు

పొదిలి రూరల్: పొదిలి తాలూకా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించి ఉచిత కంటి వైద్య శిబిరంలో 52 మందికి పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వినుకొండ వెన్నెల నేత్ర వైద్యశాల చెందిన డాక్టరు దస్తగిరి బృందం పరీక్షలు నిర్వహించారు. డాక్టరు దస్తగిరి మాట్లాడుతూ వెంటనే 10 మందికి శస్త్ర శిక్షి చేయాల్సిన అవసరం ఉందని గుర్తించినట్లు చెప్పారు. బాదుల్లా, మదర్‌వలి, డీఎల్ నరసింహం , వీరారెడ్డి, శర్మ, సుబ్బారావు, ఇస్మాయిల్, సుబ్బారావు, అంజనీకుమార్, మీరావలి, మోహన్‌రావు, జానీ, గోవిందయ్య తదితరురలున్నారు.

ఓంకార క్షేత్రంలో ప్రత్యేక పూజలు

చీరాల అర్బన్: చీరాల కొత్తపేట ఐఎల్‌టీడీ కాలనీలోని ఓంకార క్షేత్రంలో నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయంలో రాజగోపురం, కాలభైరవ, చండీశ్వర, దక్షిణామూర్తి, రాహు కేతువులు, బలిపీఠాలను ప్రతిష్టించనున్నారు. ఈ సందర్భంగా కొత్తపేటలోని పురవీధుల్లో విగ్రహాలను మేళతాళాలతో నగరోత్సం నిర్వహించారు. ఈనెల 27వ తేదీ వరకు పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు టి.సత్యనారాయణ, కార్యదర్శి ఎం.రామకృష్ణ శర్మ, జీవీ లక్ష్మీరమణలు తెలిపారు.

భద్రతా నియమాలు తప్పనిసరి


పొదిలిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

పొదిలి రూరల్: వాహనదారులు భద్రతా నియమాలు పాటించి, క్షేమంగా గమ్యానికి చేరాలని దర్శి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పి. రవికుమార్ అన్నారు. 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు సందర్భంగా సోమవారం పొదిలి లారీ ఆఫీసులో లారీ, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపరాదన్నారు. అలా నడిపిన వారికి మోటారు వాహనం చట్టం సెక్షన్ 185 ప్రకారం 6 నెలలు వరకు జైలు శిక్ష విధించవచ్చన్నారు.

విహార యాత్రకు విద్యార్థులు

యర్రగొండపాలెం: మండలంలోని కొత్తపల్లి ఎంపీయూపీ స్కూల్ విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. 60 మంది విద్యార్థులతో కూడిన బస్సును ఎంఈవో పి.ఆంజనేయులు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. విహార యాత్రల వల్ల విద్యార్థులు విజ్ఞానంతోపాటు వినోదం, మానసిక ఉల్లాసం పొంది చదువులో చురుగ్గా ఉంటారని ఎంఈఓ పేర్కొన్నారు. విహార యాత్రలో భాగంగా నాగార్జున సాగర్ డ్యామ్, బుద్ధ భవనం, ఎత్తిపోతల ప్రదేశాలను విద్యార్థులు సందర్శించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వరరావు నాయక్, పీఎంసీ చైర్మన్ నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రభాకర్, వినయ్, జ్యోతి, మస్తాన్‌బీ పాల్గొన్నారు

భీమలింగేశ్వరస్వామికి అభిషేకం

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు స్వయంభువుగా వెలసిన భీమలింగేశ్వరస్వామి వారికి విశేష ద్రవ్యాలతో పంచామృతాలతో నిత్యాభిషేకం కార్యక్రమం ప్రారంభించినట్లు ఆదివారం పూజారి సునీల్ శర్మ తెలియజేశారు. ఈ సందర్భంగా సునీల్ శర్మ మాట్లాడుతూ ప్రతి ఏడాది మాఘ మాసం మొదలు పాడ్యమి నుంచి మహాశివరాత్రి వరకు స్వామివారికి నిత్యాభిషేకం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్ని స్వామి వారి అభిషేకాలకు సహకరించాలని కోరారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం మాఘ మాసం శ్రవణం నక్షత్రం విదియ తిథి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేస్తారని శింగరకొండ దేవస్థాన ఏసీ సుభద్ర ఆదివారం తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. ప్రదోషకాలార్చన అనంతరం ఆలయాన్ని మూసివేస్తారు.

జాతీయ రహదారిపై టిప్పర్ బోల్తా

సింగరాయకొండ: మండల పరిధిలో కనుమళ్ల జంక్షన్ సమీపంలో విమానాల రన్ వేపై గ్రానైట్ రాళ్ల లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ బోల్తా పడిన ఘటన ఆదివారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో చోటుచేసుకుంది. హైవే పెట్రోలింగ్ పోలీసుల కథనం ప్రకారం.. చీమకుర్తి నుంచి రామాయపట్నం పోర్టుకు గ్రానైట్ రాళ్ల లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ డ్రైవర్ నిద్రమత్తులో హైవే మధ్యలో సిమెంట్ దిమ్మెను బలంగా ఢీకొట్టాడు. దీంతో టిప్పర్ అదుపుతప్పి ఒంగోలు వైపు వెళ్లే మార్గంలో బోల్తా పడింది. గ్రానైట్ రాళ్లు రన్‌వేపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఆ సమయంలో ట్రాఫిక్ తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద ఘటన జరిగిన వెంటనే అప్రమత్తమైన హైవే పెట్రోలింగ్ పోలీసులు సమాచారాన్ని ఎస్సై షేక్ ఫిరోజ్‌పాతిమాకు తెలిపారు. ఎస్సై సూచన మేరకు కానిస్టేబుళ్లు శిధర్‌రెడ్డి, మురళి భారీ క్రేన్, జేసీబీ తీసుకువచ్చి ఉదయం ఆరు గంటల వరకు శ్రమించి రన్‌వే పద్ద గ్రానైట్ రాళ్లు, టిప్పర్‌ను తొలగించారు.

క్లుప్తంగా

నేడు వేమన పద్య పఠనం పోటీలు

పొదిలి రూరల్: ప్రజా కవి వేమన జయంతి పురస్కరించుకొని మండల విద్యాశాఖ, మేధావుల ఆధ్వర్యంలో మండల స్థాయి వేమన పద్య పఠనం పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ ఎం. శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం పొదిలి ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. ఈ పోటీలు 3–5 తరగతులు సబ్ జూనియర్స్, 6–8 తరగతులు జూనియర్స్, 9–10 తరగతులు సబ్ సీనియర్స్,11–12 తరగతులకు సీనియర్స్ విభాగాలుగా నిర్వహిస్తామన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి హాజరవుతారన్నారు.

యాదవ మహాసభ అధ్యక్షుడిగా ఏడుకొండలు

పొదిలి రూరల్: అఖిల భారత యాదవ మహాసభ మార్కాపురం నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడిగా ఏటి ఏడుకొండలును నియమించినట్లు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. పొదిలి మండల పర్యటనలో భాగంగా ఈ నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన ఏడు కొండలు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 50 రోజుల్లో గ్రామస్థాయి కమిటీలను నియమించాలని తెలిపారు. పొదిలి మండలం ఆముదాలపల్లి పంచాయతీ రాములవీడు గ్రామానికి చెందిన ఏటి ఏడుకొండలు యాదవ మహాసభ నూతన అధ్యక్షుడుగా ఎన్నిక కావడంతో పలువురు పూలమాలలుతో సత్కరించి అభినందించారు. యాదవ మహాసభ నాయకులు మందగిరి వెంకటేష్‌యాదవ్, బాబురావు యాదవ్, మస్తాన్‌రావు యాదవ్, శ్రీనివాసరావు యాదవ్, విజయకుమార్ యాదవ్ ఉన్నారు.

1500 మందికి దుప్పట్ల వితరణ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న కృష్ణమోహన్

మార్కాపురం: పట్టణంలోని సాయి బాబా మందిరంలో 1500 మంది పేదలు, అనాథలు, దివ్యాంగులు, వృద్ధులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. మందిర అధ్యక్ష, కార్యదర్శులు గోపాలుని హరిహర రావు, పేరం సత్యనారాయణ, మందిరం యువ సమాజ్ అధ్యక్షుడు గోపాలుని కృష్ణ మోహన్, పీవీఎల్ నాగరాజు, గిరి, వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, కరీం పాల్గొన్నారు.

నేడు ప్రకృతి ఉత్పత్తుల మేళా

తాళ్లూరు: ప్రకృతి సాగుతో పండించిన పలు రకాలు ఉత్పత్తులను రైతులు అమ్ముకునేందుకు వీలుగా తాళ్లూరు వ్యవసాయశాఖ కార్యాలయం ఆవరణలో సోమవారం మేళా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. వినియోగదారులు మేళా సందర్శించి అవసమైన ప్రకృతి ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఏఓ ప్రసాదరావు కోరారు.

విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

యర్రగొండపాలెం: విద్యార్థులు చదువుపై మక్కువ పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ×చదవడం మాకిష్టం× కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని గ్రంథపాలకురాలు కె.ఝాన్సీ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయంలో విజ్ఞానాన్ని పెంపొందించుకునే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలు చదువుకోవచ్చని చెప్పారు.

విశాఖ ఉక్కుపై స్పందించని కేంద్రం

యర్రగొండపాలెం: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ విమర్శించారు. ఆదివారం స్థానిక పూల సుబ్బయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండేళ్ల నుంచి ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ఈ నెల 23, 24వ తేదీల్లో రెవెన్యూ డివిజనల్ కేంద్రాల్లో, 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని, 30వ తేదీన విశాఖలో ధర్నా, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో సీపీఐ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, కేవీ కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పుల్లలచెరువు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాజ్యలక్ష్మి తెలిపారు. ఎంపీపీ లాజర్ అధ్యక్షతన ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి అధికారులు తగిన సమాచారంతో, సర్పంచ్, ఎంపీటీసీలు హాజరు కావాలని ఎంపీడీఓ ఆదివారం ఓ ప్రకటనలో సూచించారు.

సీఎం కప్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం టౌన్: పట్టణంలో సోమవారం జరిగే ఏపీ సీఎం కప్ జిల్లా స్థాయి బాక్సింగ్ టోర్నమెంటు వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆదివారం తన నివాసంలో ఆవిష్కరించారు. క్రీడాకారులు పోటీలో పాల్గొని క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని కోరారు. కోచ్ వేణు మాట్లాడుతూ సోమవారం ఉదయం పది గంటలకు పట్టణంలోని డాక్టర్ వైఎస్సార్ క్రీడా వికాస కేంద్రంలో జిల్లా స్థాయి బాక్సింగ్ టోర్నమెంటు పోటీలను ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. కోచ్‌లు కె. శ్రీనివాసులు, పి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు కట్టించాలి


లబ్ధిదారులతో మాట్లాడుతున్న సీపీఎం బృందం

దొనకొండ: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇల్లు కట్టించాలని లేదా గృహాల నిర్మాణానికి లబ్ధిదారులకు రూ.5 లక్షలు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. బాదాపురంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలను ఆంజనేయులుతో పాటు సీపీఎం దర్శి నియోజకవర్గం నాయకులు తాండవ రంగారావు, దొనకొండ నాయకులు చిరుపల్లి అంజయ్య, కుందుర్తి అనిల్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గృహాల లబ్ధిదారులతో మాట్లాడారు. చాలా మంది స్థలాలు మంజూరైనా పక్కా గృహాలు నిర్మించుకోవడానికి ఆర్థిక స్థోమత లేక నిర్మించుకోలేదన్నారు. ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు గృహాలు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని వారు తెలిపారు.

కార్మికులకు యూనిఫాం అందజేత


కార్మికులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న దృశ్యం

దొనకొండ: స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి శుక్రవారం కార్మికులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం ఎల్లప్పుడు పచ్చదనంగా ఉండాలంటే కార్మికుల చేతుల్లో ఉందన్నారు. మీ సమస్యలు ఏవైనా ఉంటే తమకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు.

దొనకొండ: స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి పి. క్రిష్ణమూర్తి ఆదివారం కార్మికులకు యూనిఫాం పంపిణీ చేశారు. రోడ్ల వెంట చెత్త చెదారం ఉండకుండా జాగ్రత్తగా పని చేయాలని సర్పంచ్ సూచించారు.

క్రికెట్ విన్నర్ పొట్టిపల్లె టీం


నగదు బహుమతి, కప్‌ను అందుకుంటున్న విజేత జట్టు

కొమరోలు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సంక్రాంతి పురస్కరించుకుని గిద్దలూరు తాలూకా క్రికెట్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ పోటీలను దాదాపు 10 రోజులపాటు నిర్వహించగా 25 టీంలు పోటీపడ్డాయి. పొట్టిపల్లె రామక్రిష్ణ టీం, పామూరుపల్లె భాస్కర్ టీంలు ఫైనల్స్‌కు చేరుకుని తలపడగా పొట్టిపల్లె రామక్రిష్ణ టీం విన్నర్‌గా నిలిచింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కొమరోలు జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు రూ. 30 వేల నగదు బహుమతిని అందించగా రన్నర్‌గా నిలిచిన పామూరుపల్లె భాస్కర్ టీంకు 20 వేల రూపాయలు, తృతీయ బహుమతి శివాజీనగర్ శేఖర్ టీమ్‌కు 10 వేల రూపాయలు అందించారు. వైస్ ఎంపీపీ షేక్ మౌలాలి, ఎంపీటీసీలు షేక్ సుభాని, తిరుమలరాజు, వెంగయ్యచౌదరి, రమణ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం కప్ టెన్నిస్ లీగల్ పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: శాప్ జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీఎం కప్ టెన్నిస్ లీగల్ పోటీలను పట్టణంలోని టెన్నిస్ కోర్టు ఆవరణలో ఆదివారం జిల్లా లాన్ టెన్నిస్ అధ్యక్షుడు డా.జి.కె.మోహన్‌రెడ్డి, గిద్దలూరు లాన్ టెన్నిస్ అధ్యక్షుడు డా.సి.హెచ్.రంగారెడ్డి ప్రారంభించారు. డాక్టర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 10 నుంచి 16 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలకు ఈ పోటీలను ప్రారంభించినట్లు తెలిపారు. 5 మంది బాలురు, 5 మంది బాలికలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. టెన్నిస్ కార్యదర్శి వీరరాఘవులు, కోచ్ మురళీ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శివప్రసాద్, కోశాధికారి ఖాదర్ బాష, నిర్వాహకులు పాల్గొన్నారు.

సంప్రదాయాలు సంస్కృతికి పునాదులు


మాట్లాడుతున్న తులసి సూర్యప్రకాశ్

మార్కాపురం టౌన్: హిందూ సమాజంలో అనేక కులాల సంప్రదాయలు, హిందూ సంస్కృతికి పునాది వంటివని ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు తులసి, సూర్య ప్రకాశ్ అన్నారు. పట్టణంలోని షిర్డీ సాయి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మార్కాపురం గ్రామీణ ఖండ సద్భావన సమావేశంలో మాట్లాడారు. అన్య మతస్తులు హిందు మతంపై చేస్తున్న దాడులను సమర్ధవంతగా ఎదుర్కోవాలని తెలిపారు. విభాగ్ సంపర్క్ ప్రముఖ్ చెంచురామయ్య, ప్రతినిధులు కొండా మల్లికార్జున రెడ్డి, పి. శ్రీనివాస్, కాలం రాజు రామక్రిష్ణ, జింకా రామ్‌గోపాల్, సూర్యనారాయణ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.